ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

శుక్రవారం 31-07-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :2 | సంచిక : 43 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## పెల్లెట్ గన్స్‌పై సుప్రీం వ్యాఖ్యలు




అత్యవసరంలో వినియోగానికి ఓకే

రికార్డులు భద్రపరచాలని ఆదేశం

కేంద్రానికి సుప్రీం సూచనలు

## అస్సాంను ముంచెత్తిన వరదలు




78కు చేరిన మృతుల సంఖ్య

3 లక్షల మందిపై వరద ప్రభావం

551 గ్రామాలు జలదిగ్బంధం

సహాయక చర్యలు ముమ్మరం

మరోసారి భారీ వర్షాల హెచ్చరిక

ఆరెంజ్ అలర్ట్‌తో అప్రమత్తం

# ముందు పార్టీ.. తర్వాత సర్కార్!



సమన్వయ కమిటీదే ఫైనల్ ఓకే

45 రోజులకు ఒకసారి కీలక భేటీ

స్కీమ్స్‌కు పార్టీ గ్రీన్ సిగ్నల్

నామినేటెడ్ పోస్టులకు మరింత వెయిట్

గ్రాడ్యుయేట్ ఎన్నికలపై ఫుల్ ఫోకస్

ఇందిరమ్మ ఇండ్లలో లాటరీ ఫార్ములా

ప్రచారానికి కేడర్‌కు ముందస్తు బ్రీఫింగ్

పార్టీ-ప్రభుత్వ గ్యాప్‌కు చెక్

**న్యూస్ డెస్క్, 30 జూలై (ఇది కద నిజం):** 'ఇక నుంచి ప్రభుత్వపరంగా తీసుకునే కీలక నిర్ణయాలు, అమలు చేసే పథకాలు, కొత్త కార్యక్రమాలను ముందుగా పార్టీ, ప్రభుత్వం మధ్య ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీలో చర్చించి ఓకే చెప్పాలి. ఆ తర్వాతే వాటిని అమలు చేయాలి' అని సమన్వయ కమిటీలో నిర్ణయించామంటూ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. అలా చేయడం ద్వారా ప్రభుత్వపరంగా చేసే ప్రోగ్రామ్స్, స్కీమ్స్ మీద పార్టీ లీడర్లు, కేడర్‌కు అవగాహన ఏర్పడటంతో పాటు విస్తృతంగా ప్రచారం చేసే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎన్నికలపై ఇప్పటినుంచే కసరత్తు ప్రారంభిస్తున్నట్టు పేర్కొన్నారు. కో ఆర్డినేషన్ మీటింగ్ ముగిసిన తర్వాత టీపీసీసీ చీఫ్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. కమిటీలో చర్చించిన అంశాలను బహిర్గతం చేశారు.

మిగతాది 2 లో..

## తెలంగాణలో భారీ వర్షాలు

కడెంకు 77 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

ఎత్తిన ప్రాజెక్టు గేట్లు

ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

కాళేశ్వరంలో పెరిగిన నీటిమట్టం

రైతుల్లో ఆనందం.. అధికారుల అప్రమత్తం




**న్యూస్ డెస్క్, 30 జూలై (ఇది కద నిజం):** తెలంగాణ వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు నదులు, ఉపనదులు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ, మహారాష్ట్రల్లోని ఎగువ ప్రాంతాల్లో వర్షాపాతం తీవ్రమవడంతో గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలోని పలు కీలకమైన నీటిపారుదల ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో జలాశయాలు సంతరించుకుంటున్న జలకళ రైతుల్లోనూ, ప్రజల్లోనూ తీవ్ర ఆనందాన్ని నింపుతోంది.

నిజామాబాద్ జిల్లాలోని ప్రతిష్టాత్మక శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది.

## భయపడొద్దు.. నేనున్నా

జవాన్లకు డీజీ భరోసా

విధుల్లో నిర్భయంగా ముందుకు

ప్రతి నిర్ణయానికీ బాధ్యత

ఆర్‌ఏఎఫ్ చర్యల సమీక్ష

సీఆర్పీఎఫ్‌కు డీజీ సందేశం

శాంతిభద్రతలే తొలి బాధ్యత




**న్యూస్ డెస్క్, 30 జూలై (ఇది కద నిజం):** సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్పీఎఫ్) డైరెక్టర్ జనరల్(డీజీ) జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ కీలక తన సిబ్బందికి కీలక సందేశం ఇచ్చారు. విధి నిర్వహణలో నిజాయితీతో తీసుకునే ప్రతీ నిర్ణయానికి తాను పూర్తిగా బాధ్యత వహిస్తానని, ఎలాంటి భయం లేకుండా విధులు నిర్వర్తించాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. సీఆర్పీఎఫ్ ఇన్వెస్టిచర్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. జనరల్ బెటాలియన్ అయినా, లా అండ్ ఆర్డర్ అయినా విధి నిర్వహణలో మీరు తీసుకునే ప్రతీ నిర్ణయం, ప్రతి చర్యకు డైరెక్టర్ జనరల్‌గా నేనే బాధ్యత వహిస్తాను. ఎలాంటి భయం లేకుండా మీ విధులను కొనసాగించండి" అని అన్నారు.

## "పాకిస్తానీ కాశ్మీర్ అనేదే లేదు"




ఎన్‌వైటీ కథనంపై అభ్యంతరం

పీఓకేపై భారత స్పష్టీకరణ

తప్పుదారి పట్టించే హెడ్డింగ్

అమెరికాలో భారత్ స్పందన

పీఓకే భారత్‌లో అంతర్భాగమే

## డ్రగ్స్ స్మగ్లర్లుగా ప్రభుత్వ టీచర్లు

మరో టీచర్ అరెస్ట్

సిట్ దర్యాప్తు ముమ్మరం

అంతర్రాష్ట్ర డ్రగ్స్ నెట్‌వర్క్

యువతను మత్తులోకి

డిజిటల్ ఆధారాల సేకరణ




**న్యూస్ డెస్క్, 30 జూలై (ఇది కద నిజం):** ప్రభుత్వ టీచర్లే డ్రగ్స్ స్మగ్లర్లుగా మారడం కేరళ రాష్ట్రంలో సంచలనానికి దారి తీసింది. రెండ్రోజుల క్రితం ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు.. తాజాగా మరో టీచర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఓ వైపు డ్రగ్ అవేర్ నెస్ ప్రోగ్రామ్స్ ఇస్తూనే.. మరోవైపు డ్రగ్స్ ఏజెంట్లుగా మారిన వైనం కలవరపెడుతోంది. ఇన్ స్టాల్ మెంట్ పద్ధతుల్లో డ్రగ్స్ అమ్ముతూ.. యువతను మత్తుకు బానిసలుగా చేశారు. మారుపేర్లతో గుట్టుచప్పుడు కాకుండా భారీగా నగదు బదిలీలు జరుపుతున్న ఈ యువ మధ్యవర్తుల నెట్‌వర్క్ వెనుక అంతర్రాష్ట్ర మత్తుపదార్థాల ముఠా పనిచేస్తున్నట్లు పోలీసు వర్గాలు ధృవీకరించాయి. ఈ కేసు విచారణను రాష్ట్ర ప్రభుత్వం సిట్ కు అప్పగించింది. మారుపేర్లతో గుట్టుచప్పుడు కాకుండా భారీగా నగదు బదిలీలు జరుపుతున్న ఈ యువ మధ్యవర్తుల నెట్‌వర్క్ వెనుక అంతర్రాష్ట్ర మత్తుపదార్థాల ముఠా పనిచేస్తున్నట్లు పోలీసు వర్గాలు ధృవీకరించాయి.

పెద్ద ఎత్తున డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలతో సంబంధాలు ఉన్న ఈ మధ్యవర్తులలో అత్యధికులు సింథటిక్ డ్రగ్స్‌కు బానిసలైనట్లు కోజికోడ్ జిల్లా యాంటీ నార్కోటిక్స్ స్పెషల్ యాక్షన్ ఫోర్స్ అధికారి ఒకరు తెలిపారు.

## ఢిల్లీకి చేరిన పంజాబ్ పేపర్ లీక్ వ్యవహారం

ఢిల్లీలో బీజేపీ భారీ నిరసన

ఆప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

మంత్రి రాజీనామాకు డిమాండ్

పేపర్ లీక్‌పై రాజకీయ రగడ

కార్యాలయంలోకి దూసుకెళ్లే యత్నం

భారీగా పోలీసుల మోహరింపు

విచారణ వరకు పోరాటమే!

2 లో

## ఆందోళనకు దిగొచ్చిన సర్కార్

రైతు ఉద్యమం సక్సెస్

ప్రభుత్వం కీలక నిర్ణయం

పెసర కొనుగోళ్లు పెంపు

ఈ-టోకెన్ విధానానికి బ్రేక్

రైతుల ఆందోళన విరమణ




**న్యూస్ డెస్క్, 30 జూలై (ఇది కద నిజం):** రైతుల తీవ్ర నిరసనలు, ఆందోళనల నేపథ్యంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. అర్హులైన రైతుల నుంచి కొనుగోలు చేసే పెసర పంట పరిమితిని 60 శాతానికి పెంచేందుకు, కొనుగోళ్ల గడువును పొడిగించేందుకు, ఎరువుల పంపిణీలో అమల్లో ఉన్న ఈ-టోకెన్ వ్యవస్థను నిలిపివేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నివాసం వద్ద భారీ నిరసన చేపట్టిన అనంతరం, ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నివాసానికి చేరువగా వేలాది మంది రైతులు చేపట్టిన ర్యాలీతో రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

## మళ్లీ ఉద్యమానికి సీజేపీ

జంతర్‌మంతర్ వద్ద హై అలర్ట్

భారీగా పోలీసుల మోహరింపు

ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణకు డిమాండ్

హామీ తప్పిందని కేంద్రంపై విమర్శలు

విద్యార్థులకు లీగల్ సపోర్ట్

ఢిల్లీలో మళ్లీ ఉద్రిక్తత

2 లో

## ప్రతిపక్షాలకు స్పష్టమైన అజెండా లేదు

ప్రతిపక్షాలపై నడ్డా ఫైర్

చర్చల నుంచి పారిపోతున్నారు

సభ సమయాన్ని వృథా చేస్తున్నారన్న విమర్శ

ప్రభుత్వం చర్చలకు సిద్ధం

బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్న హితవు

పార్లమెంట్‌లో రాజకీయ వేడి

2 లో

## ఢిల్లీకి చేరిన పంజాబ్ పేపర్ లీక్ వ్యవహారం



**న్యూస్ డెస్క్, 30 జూలై (ఇది కద నిజం):** పంజాబ్ రాష్ట్రంలో వెలుగుచూసిన ఆరోపిత పేపర్ లీక్ వ్యవహారం పై ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని భారతీయ జనతా పార్టీ తీవ్ర నిరసనలకు దిగింది. ఢిల్లీలోని ఆప్ కేంద్ర కార్యాలయం వెలుపల గురువారం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిన భాజపా కార్యకర్తలు, ఆప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్ర స్థాయిలో నినాదాలు చేశారు. పంజాబ్‌లో విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శిస్తూ, ఈ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ పంజాబ్ విద్యాశాఖ మంత్రి హర్జోత్ సింగ్ బైన్స్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని భాజపా నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు.

ఆందోళనకారులు ఆప్ కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పంజాబ్‌లో పారదర్శకమైన పాలన అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ఆప్.. వరుస పేపర్ లీక్‌లు, అవినీతి ఆరోపణలతో యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని భాజపా నేతలు మండిపడ్డారు. ఈ వ్యవహారంపై నిష్పాక్షిక విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు తమ ఆందోళనలను విరమించేది లేదని హెచ్చరించారు. దీంతో ఢిల్లీలోని ఆప్ కార్యాలయం వెలుపల ఉద్రిక్త వాతావరణం నెలకొనగా భారీ ఎత్తున పోలీసులు మోహరించారు.

## ప్రతిపక్షాలకు స్పష్టమైన అజెండా లేదు



**న్యూస్ డెస్క్, 30 జూలై (ఇది కద నిజం):** రాజ్యసభలో ప్రతిపక్షాల తీరుపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, సభా నాయకుడు జేపీ నడ్డా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి సభను నడిపించేందుకు సహకరించకుండా ఆటంకం కలిగించడమే ప్రతిపక్షాల ప్రధాన ధ్యేయంగా మారిందని ఆయన విమర్శించారు. ప్రతిపక్షాల వద్ద లేవనెత్తడానికి ఎలాంటి కీలకమైన సమస్యలు లేవని, నిరంతరం తమ డిమాండ్లను మారుస్తూ సభను పక్కదారి పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని అంశాలపై చర్చించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని, గత సమావేశాల్లో చర్చలు జరిగిన ప్రతిసారీ సరుకు లేని ప్రతిపక్షాలకు తగిన సమాధానం లభించి భంగపాటు తప్పలేదని పేర్కొన్నారు.

ప్రతిపక్షాలు డిమాండ్ చేసిన అంశంపైనే మధ్యాహ్నం 2 గంటలకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చర్చను ప్రారంభించాల్సి ఉందని, ఒక బిల్లు కూడా విచారణకు రానుందని నడ్డా స్పష్టం చేశారు. అయినప్పటికీ సభను జరగనివ్వకుండా నిరసనలు తెలుపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షాలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం మానుకుని, సభా నిబంధనలకు అనుగుణంగా చర్చల్లో పాల్గొనాలని, పదే పదే మాట మారుస్తూ పార్లమెంట్ సమయాన్ని వృధా చేయడం సరికాదని ఈ సందర్భంగా జేపీ నడ్డా హితవు పలికారు.

## డ్రగ్స్ స్మగ్లర్లుగా ప్రభుత్వ టీచర్లు

**మొదటి పేజీ తరువాయి**

విలాసవంతమైన జీవితం గడపడానికి, అలాగే మరికొంతమంది యువకులను డ్రగ్ క్యారియర్లుగా మార్చడానికి ఈ ఆర్థిక మధ్యవర్తిత్వ పాత్రను సులువైన ఆదాయ మార్గంగా వీరు ఎంచుకున్నారని ఆయన పేర్కొన్నారు. కేరళలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు సంయుక్తంగా పనిచేస్తూ, ఈ రాకెట్‌తో సంబంధం ఉన్న అందరినీ పట్టుకోవడానికి కఠిన చర్యలు చేపడుతున్నాయని చెప్పారు.

స్థానిక నివేదికలు సమాచారం ఆధారంగా.. గతంలో పేరంబ్రా బ్లాక్ రిసోర్స్ సెంటర్ నుండి అరెస్టయిన స్పెషల్ ఎడ్యుకేటర్లకు సన్నిహితులుగా వ్యవహరించిన గ్రామీణ ఉపాధ్యాయులు, విద్యార్థుల వివరాలను ఎస్ఐటీ సేకరిస్తోంది. అంతర్రాష్ట్ర డ్రగ్స్ అక్రమ రవాణాదారులకు ఆర్థిక మధ్యవర్తులుగా వ్యవహరించారనే ఆరోపణలతో కే.సి. కీర్తన, కే. కావ్య, వి.పి. నీష్మా అనే ముగ్గురు ప్రభుత్వ టీచర్లను పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. వీరితో పాటు.. ఈ నెట్‌వర్క్‌తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై ఇరిట్టికి చెందిన ఆన్‌లైన్ డెలివరీ బాయ్ జిజిన్ కురియాకోస్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. డిజిటల్ ఆధారాలు, ముగ్గురు టీచర్ల వాంగ్మూలం ఆధారంగా మరో ముగ్గురు అనుమానిత మధ్యవర్తులను త్వరలోనే విచారించనున్నట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి.

మరొకవైపు, నిందితులు ఎవరైనా దేశం దాటి లేదా రాష్ట్ర సరిహద్దులు దాటి పారిపోకుండా ఎయిర్‌పోర్టులు, జిల్లా సరిహద్దుల వద్ద నిఘాను తీవ్రతరం చేశారు. కోజికోడ్ రూరల్ ప్రాంతాల్లో స్థానిక డ్రగ్స్ విక్రయాలను సమన్వయం చేయడంలో గతంలో డ్రగ్ ట్రాఫికింగ్ కేసులతో సంబంధం ఉన్న కొందరు ప్రవాస కేరళీయుల హస్తం ఉన్నట్లు అనుమానిస్తున్నామని, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో సహకారంతో వారిని పట్టుకునేందుకు దర్యాప్తు వేగవంతం చేశామని స్టేట్ యాంటీ నార్కోటిక్స్ స్పెషల్ యాక్షన్ ఫోర్స్ అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు. రహస్య కార్యకలాపాల కోసం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తున్న నిందితుల కాల్ డేటా రికార్డులు, బ్యాంక్ లావాదేవీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. దర్యాప్తు పూర్తయిన తర్వాతే ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

## ఆందోళనకు దిగొచ్చిన సర్కార్



**న్యూస్ డెస్క్, 30 జూలై (ఇది కద నిజం):** రైతుల తీవ్ర నిరసనలు, ఆందోళనల నేపథ్యంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. అర్హులైన రైతుల నుంచి కొనుగోలు చేసే పెసర పంట పరిమితిని 60 శాతానికి పెంచేందుకు, కొనుగోళ్ల గడువును పొడిగించేందుకు, ఎరువుల పంపిణీలో అమల్లో ఉన్న ఈ-టోకెన్ వ్యవస్థను నిలిపివేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నివాసం వద్ద భారీ నిరసన చేపట్టిన అనంతరం, ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నివాసానికి చేరువగా వేలాది మంది రైతులు చేపట్టిన ర్యాలీతో రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో బుధవారం రాత్రి సచివాలయంలో రైతు నాయకులు, ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సఫలం కావడంతో రైతులు తమ ఆందోళనను విరమిస్తున్నట్లు ప్రకటించారు.

రాష్ట్ర ప్రభుత్వ సానుకూల నిర్ణయంతో భోపాల్‌లో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న రైతు నిరసనలకు తెరపడింది. ఎరువుల కోసం ఈ-టోకెన్ల విధానం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అలాగే పెసర కొనుగోళ్ల పరిమితిని పెంచి గడువు పొడిగించాలని డిమాండ్ చేస్తూ అన్నదాతలు రోడ్లపైకి వచ్చారు. శాంతియుతంగా సాగిన చర్చల ద్వారా ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ హామీల మేరకు కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం కానుండటంతో లక్షలాది మంది రైతులకు ఊరట లభించనుంది.

## మళ్లీ ఉద్యమానికి సీజేపీ



**న్యూస్ డెస్క్, 30 జూలై (ఇది కద నిజం):** కాక్రోచ్ జనతా పార్టీ చేపడుతున్న ఆందోళనలకు సంబంధించి నిరసనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో మళ్లీ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆ పార్టీ తాజాగా హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యగా ఢిల్లీ పోలీసులు జంతర్ మంతర్ వద్ద భద్రతను భారీగా పెంచారు. నిరసనకారులు పరిమితి దాటి ముందుకు రాకుండా, ఇనుప బారికేడ్లను పెట్టడంతో పాటు అదనపు పోలీసు బలగాలను రంగంలోకి దించారు.

ఉద్యమకారులపై ఎలాంటి న్యాయపరమైన చర్యలు తీసుకోబోమని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని కాక్రోచ్ జనతా పార్టీ ఆరోపించింది. ప్రభుత్వం తన మాట తప్పడంతో మళ్లీ వీధుల్లోకి వచ్చి పోరాటం చేస్తామని సిజెపి స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే మాజీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను డిమాండ్ చేస్తూ సిజెపి గతంలో 36 రోజుల పాటు జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టిన ప్రదేశంలో పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఢిల్లీ పోలీసులతో పాటు పారామిలిటరీ బలగాలు, ఇతర భద్రతా ఏజెన్సీలు అక్కడ భారీగా మోహరించాయి.

గతంలో జూలై 25న కుదిరిన ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని, నిరసనకారులపై క్రిమినల్ చర్యలను కొనసాగిస్తోందని సిజెపి ఆరోపించింది. హామీలు ఇచ్చినప్పటికీ బిజెపి పాలిత రాష్ట్రాల్లో వందలాది మంది విద్యార్థులను అరెస్టు చేశారని సిజెపి ప్రతినిధి అశుతోష్ రంకా విమర్శించారు. నిరసనకారులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లన్నింటినీ వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, కొత్త కేసులు నమోదు చేయడాన్ని నిలిపివేయాలని మరియు కుదిరిన ఒప్పంద పత్రాన్ని బహిరంగపరచాలని ఆయన డిమాండ్ చేశారు.

మరోవైపు సిజెపి వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే మాట్లాడుతూ, ప్రభుత్వం తమను మళ్లీ ఉద్యమ బాట పట్టేలా చేస్తోందని అన్నారు. విద్యార్థుల ఆగ్రహం కేవలం ఒక్క మంత్రిపైనే కాదని, మొత్తం ప్రభుత్వంపైనే ఉందని, ప్రభుత్వం ఇప్పటికైనా దారిలోకి రాకపోతే విద్యార్థులే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. లీగల్ రీచ్ పెంచే దిశగా సిజెపి దేశవ్యాప్తంగా న్యాయ సహాయ సెల్‌ను ఏర్పాటు చేయడంతో పాటు 'సాక్షి' అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించింది. నిరసనల్లో కేసులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు న్యాయ సహాయం అందించేందుకు రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ రూ. 1 కోటి నిధిని ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కాగా, ధర్మేంద్ర ప్రధాన్ తన కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయడంతో జూలై 25న సిజెపి తమ నిరసనను తాత్కాలికంగా విరమించిన సంగతి తెలిసిందే.

## ముందు పార్టీ.. తర్వాత సర్కార్!

**మొదటి పేజీ తరువాయి**

ప్రతి నెలన్నరకు ఓసారి మీటింగ్..



పార్టీ, ప్రభుత్వం మధ్య ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ తొలి సమావేశం బుధవారం ఢిల్లీలో జరిగింది. కమిటీలో సభ్యులుగా ఉన్న పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, సీతక్క, వంశీచంద్ రెడ్డి, ఏఐసీసీ సెక్రెటరీ సావంత్ పాల్గొన్నారు. ఇకమీదట ప్రతి 45 రోజులకు ఓసారి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 'ఈ సమావేశంలో ప్రభుత్వం ప్రకటించే కీలక నిర్ణయాలు, పథకాలు, ప్రోగ్రామ్స్‌ను చర్చించాలి. ఆ తర్వాతే వాటిని అమలు చేయాలి. దీనితో ప్రభుత్వం, పార్టీ మధ్య గ్యాప్ రాకుండా ఉంటుంది. అలాగే, పథకాలపై ప్రచారం చేసేందుకు లీడర్లు, కేడర్‌కు అవగాహన ఉంటుంది' అని పీసీసీ చీఫ్ వివరించారు. "పార్టీ కార్యక్రమాలపై అధిష్టానం సంతృప్తిగా ఉంది. ఏఐసీసీ ఇచ్చిన కార్యక్రమాలను అన్నింటినీ అమలు చేస్తున్నాం' అని వెల్లడించారు.

నామినేటెడ్ పోస్టుల భర్తీ ఆలస్యం

ఈ భేటీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశంపై చర్చించలేదని, వాటిని భర్తీ చేసేందుకు మరికొంత సమయం పట్టొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. "ఇప్పుడు 'ఎస్ఐఆర్' కార్యక్రమం కొనసాగుతున్నది. లీడర్లు, కేడర్ మొత్తం ఆ పనిలో నిమగ్నమయ్యారు. ఈ మధ్య పదవీకాలం ముగిసిన వాళ్లకు మరోసారి పదవులు ఇవ్వాలా? కొత్తవాళ్లకే ఇవ్వాలా? అనే అంశాలపై తుది నిర్ణయం జరగలేదు. అందుకని వాటిని భర్తీ చేసేందుకు మరికొంత సమయం పట్టొచ్చు' అని మహేశ్ కుమార్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని వివరించారు. లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు లేకుండా ఉండేందుకు లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలుచేస్త్?న్న ఉచిత విద్యుత్, సన్నబియ్యం పథకాలతో ప్రజల్లో పార్టీకి ఆదరణ పెరుగుతోందన్నారు.

గ్రాడ్యుయేట్ ఎన్నికలు కీలకం

వచ్చే ఏడాది మార్చి-ఏప్రిల్‌లో జరుగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను పార్టీ సీరియస్‌గా తీసుకుంటుందని పీసీసీ చీఫ్ తెలిపారు. నెలరోజుల్లో రెండు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేస్తామన్నారు. 'ఎస్ఐఆర్' కార్యక్రమం ముగిసిన వెంటనే గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై ఫోకస్ పెడుతామన్నారు. యాదగిరిగుట్ట పాలకమండలిని ప్రకటించే ముందు పార్టీలోని లీడర్లతో సంప్రదింపులు చేస్తే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. గుట్టను సీఎం అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని, అందులో భాగంగానే కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పార్టీ లీడర్ల మధ్య ఉన్న విభేదాలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు.

## తెలంగాణలో భారీ వర్షాలు

**మొదటి పేజీ తరువాయి**



ప్రస్తుతం జలాశయంలోకి 12,900 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా, ప్రాజెక్టు నీటి నిల్వ 17.103 టీఎంసీలకు చేరింది. కాకతీయ కాలువ ద్వారా దిగువకు 300 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. అలాగే, నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలంలో ఉన్న స్వర్ణ ప్రాజెక్టుకు ఉదయం వేళకు నీటి సామర్థ్యం అర టీఎంసీ దాటి, ఇన్ ఫ్లో దాదాపు 10 వేల క్యూసెక్కులకు చేరింది. నిర్మల్ జిల్లాకే తలమానికమైన కడెం ప్రాజెక్టుకు వరద నీరు విపరీతంగా పోటెత్తుతోంది. ఉదయం 11:00 గంటల సమయానికి కడెం ప్రాజెక్టుకు ఏకంగా 77,442 క్యూసెక్కుల భారీ ఇన్ ఫ్లో నమోదు కాగా, పరిస్థితికి అనుగుణంగా అధికారులు 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

ఇక జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద ప్రాణహిత, గోదావరి ఉభయ నదులు పరవళ్లు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అక్కడ నీటిమట్టం 6.320 మీటర్ల ఎత్తులో మెట్ల వద్దకు చేరడంతో తీరం కొత్త రూపు సంతరించుకుంది. గోదావరి జలాలు పోటెత్తడంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కి ఇన్ ఫ్లో భారీగా పెరిగింది. ఎన్డీఎస్ఏ సూచనలను పాటిస్తూ అధికారులు బ్యారేజ్ కి చెందిన మొత్తం 85 గేట్లను ఎత్తి ఉంచారు. ప్రస్తుతం అక్కడ ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో సమంగా 1,01,530 క్యూసెక్కులుగా కొనసాగుతుండటంతో గోదావరి ప్రవాహం దిగువకు వేగంగా పయనిస్తోంది. ప్రాజెక్టుల్లో క్రమంగా నీటి నిల్వలు పెరుగుతుండటంతో నీటిపారుదల శాఖ అధికారులు పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నారు.

## పెల్లెట్ గన్స్‌పై సుప్రీం వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 30 జూలై (ఇది కద నిజం):** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి నిరసనగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనకారులపై పెల్లెట్ గన్స్ ఉపయోగించడంపై సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గురువారం తీవ్రంగా స్పందించింది. నిరసనకారులపై ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ వాడిన మందుగుండు సామగ్రి రికార్డులను భద్రపరచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. పెల్లెట్ గన్స్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని కోరుతూ మాజీ సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషనర్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి యశోవర్ధన్ ఆజాద్‌తో పాటు మరో ఇద్దరు బాధితులు దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం ఇవాళ విచారణ జరిపింది. అత్యవసర పరిస్థితుల్లో పెల్లెట్ గన్స్ వాడే అధికారం పోలీసులకు ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేసింది. గాయపడిన బాధితులకు అత్యుత్తమ చికిత్స అందించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## అస్సాంను ముంచెత్తిన వరదలు



**న్యూస్ డెస్క్, 30 జూలై (ఇది కద నిజం):** అస్సాంలో సంభవించిన భారీ వరదలు తీరని విషాదాన్ని మిగిల్చాయి. అస్సాం రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ విడుదల చేసిన తాజా హెచ్చరిక ప్రకారం, శివసాగర్ జిల్లాలో ఇద్దరు, గోలాఘాట్‌లో ఒకరు మరణించడంతో వరద మృతుల సంఖ్య ఏకంగా 78కి చేరింది. రాష్ట్రవ్యాప్తంగా ఏడు జిల్లాల్లో ఇప్పటికీ 3 లక్షలకు పైగా ప్రజలు వరద కష్టాల్లో మునిగిపోయారు. 21 రెవెన్యూ సర్కిళ్ల పరిధిలోని 551 గ్రామాలు నీటమునిగాయి. సుమారు 21,523 హెక్టార్ల పంట పొలాలు మునిగిపోయి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. బాధిత జిల్లాల్లో చరాయిదేవు పరిస్థితి అత్యంత ఘోరంగా ఉంది. ఇక్కడ ఏకంగా 1.37 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఆ తర్వాత శివసాగర్, జోర్హాట్ జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ప్రస్తుతం 71 పునరావాస కేంద్రాల్లో 16,500 మందికి పైగా ఆశ్రయం పొందుతుండగా, మరో 72,000 మందికి 30 సహాయ కేంద్రాల ద్వారా నిత్యావసరాలు అందిస్తున్నారు. వరద తాకిడికి మౌలిక వసతులు, రోడ్లు, పాఠశాలలు ధ్వంసమవ్వడమే కాకుండా.. 11,000కు పైగా జీవాలు కొట్టుకుపోయాయి. మరో వైపు రాజధాని గువాహటితో పాటు కామరూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో అర్బన్ ఫ్లడ్డింగ్ (పట్టణ వరదలు) ఇంకా వీడలేదు. పదుంబరి, బోరాగావ్, జూ రోడ్, హాతిగావ్ వంటి అనేక ప్రాంతాలు బురద, నీటితో నిండిపోయాయి.

పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మతో ఫోన్‌లో మాట్లాడి సహాయక చర్యలను సమీక్షించారు. కేంద్రం నుంచి అన్ని రకాల సాయం అందిస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. వరద నీరు తగ్గుముఖం పట్టినా, ఇళ్లలోకి చేరిన బురద, ధ్వంసమైన రోడ్ల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీఎం తెలిపారు. బాధితులను ఆదుకోవడానికి బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రుణ సదుపాయాలపై నిర్ణయం తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్ తూర్పు ప్రాంత పర్యటనలో భాగంగా సేనలు చేపడుతున్న వరద సహాయక చర్యలను సమీక్షించి, బలగాల సేవలను అభినందించారు. ఇదిలా ఉంటే, వాతావరణ శాఖ నుంచి మరో బాంబు లాంటి వార్త వచ్చింది. జులై 30 నుంచి ఆగస్టు 1 వరకు అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్‌లలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. తీన్‌సుకియాతో పాటు పొరుగు రాష్ట్రాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఈ వర్షాల వల్ల మళ్లీ హఠాత్తుగా వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని హెచ్చరించడంతో, సహాయక బృందాలు మరియు విపత్తు నిర్వహణ శాఖ అలర్ట్‌లో ఉన్నాయి.

## భయపడొద్దు.. నేనున్నా

**మొదటి పేజీ తరువాయి**



ఇటీవల నీట్ పేపర్ లీక్ నిరసనల్లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్(ఆర్ఏఎఫ్) చేపట్టిన చర్యలపై సమీక్ష నిర్వహిస్తామని కూడా ఆయన వెల్లడించారు. దేశవ్యాప్తంగా అల్లర్లు, నిరసనలు జరుగుతున్న ఈ సమయంలో సీఆర్ఫీఎఫ్ డీజీ నుంచి ఈ వ్యాఖ్యలు రావడం ఆసక్తికరంగా మారింది.

ఆర్ఏఎఫ్ సీఆర్పీఎఫ్‌లో భాగంగా పనిచేస్తూ అల్లర్ల నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణలో ప్రత్యేక శిక్షణ కలిగిన దళంగా ఉంది. సీఆర్పీఎఫ్, రాష్ట్ర పోలీసులతో సమన్వయం చేసుకుంటూ వివిధ విధుల్ని నిర్వర్తిస్తోంది. ఈశాన్య రాష్ట్రాల్లో తిరుగుబాటు గ్రూపుల అణచివేతలో, దేశంలోని మిగతా ప్రాంతాల్లో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు చేపడుతోంది. సీఆర్పీఎఫ్ కోబ్రా కమాండో గెరిల్లా, అటవి యుద్ధ తంత్రాల్లో ప్రత్యేక నైపుణ్యాన్ని కలిగి ఉంది. 2024 నవంబర్‌లో మణిపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది అనుమానిత కుకీ ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఘటనలో కూడా సీఆర్పీఎఫ్ కీలక పాత్ర పోషించింది.

## "పాకిస్తానీ కాశ్మీర్ అనేదే లేదు"



**న్యూస్ డెస్క్, 30 జూలై (ఇది కద నిజం):** పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ పై ది న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన కథనంపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తి చేసింది. "పాకిస్తానీ కాశ్మీర్" అనే పదాన్ని ఉపయోగించడంపై అభ్యంతరం తెలిపింది. "పాకిస్తానీ కాశ్మీర్ అనేదే లేదు.. అది పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్" అని అమెరికా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.

పీఓకేలో గత కొంత కాలంగా అక్కడి ప్రజలు హక్కుల కోసం, ఎన్నికల్లో కాశ్మీర్ శరణార్థులకు రిజర్వేషన్లు కల్పించడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తున్నారు. దీనిపై వార్తను కవర్ చేస్తూ ""Clashes Erupt in Pakistani Kashmir as Voting in Local Election Begins" అనే శీర్షికతో న్యూయార్క్ టైమ్స్ కథనాన్ని ప్రచురించింది. అయితే, ఈ హెడ్డింగ్‌ను భారత్ తప్పుపట్టింది. అమెరికాలోని భారత రాయబార కార్యాలయం సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "ఈ హెడ్డింగ్ తప్పుదారి పట్టించేలా ఉంది. పాకిస్తానీ కాశ్మీర్ అనే ప్రాంతం లేదు, అది పాక్ ఆక్రమిత కాశ్మీర్ మాత్రమే" అని పేర్కొంది.

జమ్మూ కశ్మీర్, లడఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలు భారతదేశంలో అంతర్భాగమని, అవి ఎప్పటికీ భారతదేశంలోనే విడదీయరాని భాగాలుగా ఉంటాయని స్పష్టం చేసింది.పాకిస్తాన్ ఆక్రమించిన ప్రాంతంలో ప్రజలపై హింసకు పాల్పడుతుందని ఆరోపించింది. ఇదిలా ఉంటే, నర్యీయార్క్ టైమ్స్ కథనంలో పీఓకేలోని మీర్పూర్ ప్రాంతంలో ఎన్నికల సందర్భంగా పోలీసులు, పౌరహక్కుల సంఘం కార్యకర్తలకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. తన కథనంలో పాకిస్తాన్ మానవ హక్కుల కమిషన్ స్వతంత్ర విచారణ జరపాలని కోరింది. పాకిస్తాన్ సైన్యం ఈ ఉద్యమాన్ని అణచివేస్తోంది. భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 30 మందికి పైగా మరణించినట్లు తెలుస్తోంది.

# రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ కాలనీ వాసులు

**• సీసీ రోడ్డు నిర్మాణానికి వినతి**



ఇది కద నిజం, అత్తాపూర్ :రాజేంద్రనగర్ పరిధిలోని హైగూడ, ఉప్పరపల్లి సన్‌రైజ్ హోమ్స్ కాలనీ సమీపంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ కాలనీ (రోడ్ నెం: 3 ఎక్స్‌టెన్షన్) వాసులు స్థానిక సమస్యలపై దృష్టి సారించారు. కాలనీలో ప్రధాన సమస్యగా మారిన రోడ్ల దుస్థితిని పరిష్కరించాలని కోరుతూ వారు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. గత ఆరు సంవత్సరాలుగా ఈ కాలనీలో పలువురు ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నట్లు వారు తెలిపారు. అయితే సరైన రోడ్లు లేకపోవడం వల్ల తాము పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే ముందుంచారు. ప్రధానంగా వర్షాకాలంలో ప్రయాణించడానికి, నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పరపల్లి ప్రాంతం నుంచి వచ్చే వర్షపు నీరు, డ్రైనేజీ నీరు రోడ్లపైకి చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని వివరించారు. రోడ్లపై భారీగా గుంతలు పడి దుర్భర పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఈ సమస్యపై కాలనీవాసులు చేసిన విజ్ఞప్తిని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్వీకరించారు. తక్షణమే స్పందించిన ఆయన, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా తమ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ హక్కుల సాధన సమితి రాజేంద్రనగర్ నియోజకవర్గ సమావేశం

**• నూతన కమిటీలు ఎన్నిక**

ఇది కద నిజం, రాజేంద్రనగర్ : బీసీ హక్కుల సాధన సమితి రాజేంద్రనగర్ నియోజకవర్గ సమావేశం రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. బీసీ హక్కుల సాధన సమితి రాజేంద్రనగర్ మండల ఇంచార్జ్ జే ఆనంద్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సీపిఐ మాజీ కార్యదర్శి, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో, చట్టసభలైన పార్లమెంట్ మరియు అసెంబ్లీలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే వార్షిక బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం 50 శాతం నిధులను బీసీల సంక్షేమానికి కేటాయించాలని, 5 శాతం కూడా జనాభా లేని వారికి 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించడం వల్ల బీసీలు నష్టపోతున్నారని, కావున దానిని పునర్ పరిశీలించి రద్దు చేయాలని కోరారు. టీజీపీఎస్సీ జీవో 29ని రద్దు చేయాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం సబ్-కోటా కేటాయించాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలకు నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజేంద్రనగర్ మండల అధ్యక్షులుగా జే ఆనంద్ గౌడ్, అధ్యక్షులుగా జె సదానంద గౌడ్, ఉపాధ్యక్షులుగా గుజ్జరీ శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా కే మనోజ్, సహాయ కార్యదర్శిగా కే మౌనికతో పాటు 15 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గండిపేట్ మండల అధ్యక్షులుగా ఆర్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎం. గోపాల్‌తో పాటు 11 మందితో కమిటీని, శంషాబాద్ మండల అధ్యక్షులుగా డి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కావలి మల్లేష్‌తో పాటు 11 మందితో కూడిన కమిటీని ఎన్నుకున్నారు. ఈ



కార్యక్రమంలో సీపిఐ శంషాబాద్ కార్యదర్శి నరగిరి, గండిపేట్ కార్యదర్శి మల్లేష్, రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జె. విజయ్ ఆనంద్ గౌడ్, భారత జాతీయ మహిళా సమాఖ్య (NFIW) రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి కన్యగారి లక్ష్మి, NFIW రాజేంద్రనగర్ మండల అధ్యక్షురాలు మునేశ్వరి, కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, గంగారం, శాలిని, జ్యోతి, మధు తదితరులు పాల్గొన్నారు.

# బోనాలు ఏర్పాట్లు సవ్యంగా నిర్వహించాలి

**అధికారులకు పద్మారావు గౌడ్ ఆదేశాలు**

ఇది కద నిజం,సికింద్రాబాద్ : చిలకలగూడా కట్ట మైసమ్మ దేవాలయంలో జరిగే బోనాలు వేడుకల్లో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంగా వ్యవహరించి అన్నీ ఏర్పాట్లు జరపాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన చిలకలగూడా కట్ట మైసమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలు ఏర్పాట్లను పరిశీలించారు. వివిధ విభాగాల అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ - చిలకలగూడ కట్ట మైసమ్మ దేవాలయం లో ఆగష్టు 9 తేధీన బోనాలు, 10న రంగం వేడుకలు జరుగుతాయని, పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. బోనం తో వచ్చే భక్తులకు ప్రత్యేకంగా క్యూ లైన్ లు ఏర్పాటు చేయాలని, బారికేడ్ లు ఏర్పాటు చేయాలని కోరారు. పోలీస్ లు సరైన సమన్వయం ఏర్పాటు చేసుకోవాలని, సీ సీ. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపులను పద్ధతిగా చేపట్టాలని పద్మారావు గౌడ్ కోరారు. మున్సిపల్ అధికారులు రోడ్ల ప్యాచ్ వర్క్ లు పూర్తి చేయాలి, పారిశుద్ధ్య పనులు నిరంతం సాగించాలని, వీధి దీపాలు సవ్యంగా పనిచేయాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కరెంట్ పోకుండా జాగ్రత్త పడాలని జనరేటర్ లు సిద్దంగా ఉంచుకోవాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. జల మండలి ద్వారా మంచినీటి సరఫరా రెండు రోజులు చేపట్టాలని, మెడికల్ డిపార్టుమెంటు ద్వారా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరారు. తమ క్యాంపు కార్యాలయం ద్వారా అన్నీ విభాగాల అధికారులు సమన్వయం ఏర్పాటు చేసుకోవాలని పద్మారావు గౌడ్ సూచించారు. బోనాలు సందర్భంగా కట్ట మైసమ్మ దేవాలయానికి అదనంగా నిధులను మంజూరు చేయిస్తామని, ప్రభుత్వం ద్వారా లభించని పక్షంలో సొంత విరాళాన్ని అందించేందుకు సిద్ధమని పద్మారావు ప్రకటించారు. చిలకలగూడా మెయిన్ రోడ్డు పునర్నిర్మాణం ప్రతిపాదనలు రూపొందించాలని, ఆలయం హక్కుదారులకు ఆర్థిక సాయాన్ని పెంచాలని ఆదేశించారు. ఆలయం ఛైర్మన్



గుంటి కృష్ణ, కార్యనిర్వహణాధికారి మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సామాల హేమ, రాసురి సునీత, యువ నేత తీగుళ్ళ కిశోర్ కుమార్, వివిధ విభాగాల అధికారులు, నాయకులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్లు సామాల హేమ, రాసురి సునీతలు మాట్లాడుతూ అధికారులు ప్రోటోకాల్ నిబంధనలు ఉల్లంఘిస్తు చట్టాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ప్రజల ద్వారా ఎన్నికైన స్థానిక శాసనసభ్యుడికి సమాచారం అందించడం లేదని, ఆహ్వాన పత్రికల ముద్రించడంలో కూడా వివక్ష చూపుతున్నారని సామాల హేమ తదితరులు అభ్యంతరం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు పాటించాలని పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు.

# నవాబుపేట్ మెయిన్ రోడ్డును వెంటనే బాగు చేయించాలి

**బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పత్తేపురం ప్రభాకర్ రెడ్డి**






ఇది కద నిజం : నవాబుపేట్ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు పూర్తిగా ధ్వంసమై ప్రమాదకరంగా మారిందని, పెద్ద పెద్ద గుంతలతో వర్షం కారణంగా నీరు నిండిపోవడంతో వాహనదారులకు ప్రయాణం నరకప్రాయంగా మారిందని బీజేపీ నవాబుపేట్ మండల ప్రధాన కార్యదర్శి పత్తేపురం ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రోజు ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన స్పందిస్తూ, రోడ్డు గుంతలు సరిగా కనిపించక ఒక స్కూటీ, అలాగే స్ప్లెండర్ బైక్ వాహనదారులు కిందపడి తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రోడ్డు బాగాలేకపోవడం వల్ల రోజురోజుకు ఇలాంటి ప్రమాదాలు చాలా జరుగుతున్నాయని ప్రభాకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఒక గుంతను తప్పించబోతే ఇంకో గుంత ఎదురవుతోందని, లేదా ఒక గుంతను దాటబోయి వేరే వాహనాలను ఢీకొట్టడం లేదా గుంతలలో పడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందని ఈ పరిస్థితి ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. నవాబుపేట్ రోడ్ల దుస్థితిపై గతంలో తాము చేసిన పోరాటాలను ఆయన గుర్తుచేశారు. ఇదివరకే మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నోసార్లు, అనేక విధాలుగా రాస్తారోకోలు, ధర్నాలు చేశామని తెలిపారు. అంతేకాకుండా పాదయాత్రలు నిర్వహించి, అధికారులకు మెమొరాండాలు ఇచ్చామని, చివరికి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో "బాశ్రీశ్రీ జుఎవం వాఅ ఛీఘుఎజూవ్ =ఖీుఎం" పేరుతో ఎన్నో ఉద్యమాలు చేసినప్పటికీ దశాబ్దాల కాలంగా ఫలితం మాత్రం శూన్యంగానే మిగిలిందని ఆయన విమర్శించారు. ఇకనైనా అధికారులు, పాలకులు మొద్దునిద్ర నుంచి లేవాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ సమస్యను వెంటనే పరిష్కరించి రోడ్డును బాగు చేయాలని మండల ప్రజల తరపున ప్రభాకర్ రెడ్డి గట్టిగా కోరారు.

# జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలసిన కడప ఎంపీ అవినాష్ రెడ్డి.



ఇది కద నిజం న్యూస్ కడపజిల్లా జూలై 29: కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలసిన కడప పార్లమెంటు సభ్యులు అవినాష్ రెడ్డి. కేంద్రమంత్రి తో మాట్లాడుతూ.. వైఎస్సార్, కడపజిల్లాలోని ముద్దనూరు నుంచి కడప వరకూ ఉన్న రోడ్డను నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేయాలని, అలాగే కడప ఇర్కాన్ సర్కిల్ నుంచి జేఎంజే సర్కిల్ వరకూ ఉన్న రోడ్డను 4 లైన్లుగా మార్చాలని,పెరిగిన వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని కడప కార్పొరేషన్ పరిధిలోని ఇర్కాన్ సర్కిల్ నుంచి ఐటీఐ సర్కిల్ వరకూ ఫుట్ పాత్ లను, ఇంటర్ లాకింగ్ పేవర్ బ్లాక్స్ తో పార్కింగ్ ఏర్పాటు, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ ఏర్పాటు, తదితర పనులు చేపట్టి ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలని ఎంపీ అవినాష్ రెడ్డి కోరారు. పై మూడు ప్రతిపాదనలపైన కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో వీటిపై చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# సీఎం సహాయ నిధి ఎల్ఓసీలను అందజేసిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



ఇది కద నిజం, సికింద్రాబాద్ : పేద ప్రజలకు వైద్య సేవలను అందుబాటులో నిలుపుతామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ తెలిపారు. వారాసిగూడా కు చెందిన బీ. డీ. జూలీ, షాబాజ్ గూడా కు చెందిన సయ్యద్ అబ్దుల్ రషీద్, సీతాఫలమండీ కి చెందిన వీ. శ్రీనివాస్ లు అనారోగ్యం బారిన పడి తగిన చికిత్స కి అవసరమైన ఆర్థిక సాయనికై సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ ను ఆశ్రయించగా, వారికి నిమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవలను అందించేందుకు వీలుగా జూలీకి లక్షా 10 వేలు, వీ. శ్రీనివాస్ కు రూ. లక్షన్నర, అబ్దుల్ రషీద్ కు 75 వేల చొప్పున నిధులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించి, వారికి గురువారం సీతాఫలమండీ లోని ఎమ్. ఎల్. ఏ. క్యాంపు కార్యాలయంలో ఎల్. ఓ. సి. పత్రాలను అందించారు. కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు సామల హేమ, రాసురి సునీత, యువ నాయకుడు కిశోర్ కుమార్ గౌడ్, సమన్వయకర్త రాజా సుందర్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు తమ అవసరాలకు సీతాఫలమండీ లోని తమ క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు.

# భారీ వర్షాల వేళ అప్రమత్తంగా ఉండాలి : పిట్లం ఎస్సై ఆంజనేయులు



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, పిట్లం, జూలై 30: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని పిట్లం ఎస్ఐ ఆంజనేయులు సూచించారు. పాడుబడిన ఇళ్లలో ఉండరాదని, అత్యవసరం అయితేనే బయటకు వెళ్లాలని తెలిపారు. కరెంట్ స్తంభాలు, తెగిన విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని, వాగులు, వంతెనలు, నదులు దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో తిరగకుండా ఉండాలని, చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తాగునీటిని మరిగించి వినియోగించాలని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈత, చేపల వేట లేదా సెల్ఫీల కోసం వరద ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలను ప్రమాదంలో పడేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలంతా సురక్షిత ప్రాంతాల్లో ఉండి అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

# జిల్లేడు చౌదర్ గూడ పోలీస్ స్టేషన్‌ను మండల కేంద్రంలోనే నిర్మించాలి

**డీజీపీకి వినతి పత్రం అందజేసిన జేఏసీ నాయకులు**



ఇది కద నిజం : జిల్లేడు చౌదర్ గూడ పోలీస్ స్టేషన్‌ను మండల కేంద్రంలోనే నిర్మించాలని కోరుతూ జేఏసీ నాయకులు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మచ్చ సుధాకర్ రావు, సయ్యద్ హఫీజ్ భాయ్, పడకంటి వెంకటేష్ తదితరులు పాల్గొని వినతి పత్రం అందజేశారు. ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన జిల్లేడు సంస్థానం, చౌదర్ గూడ మార్కెట్ వ్యాపార కేంద్రం, బ్యాంకులు, విద్యా సంస్థలు వంటి ఎన్నో సౌకర్యాలు ఉన్నప్పటికీ, పోలీస్ స్టేషన్‌ను ఇక్కడి నుంచి తరలించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటని వారు ప్రశ్నించారు. పోలీస్ స్టేషన్ తరలింపు ఎవరికి లాభం చేకూరుస్తుందని, ఇది నూతన మండల కేంద్రం కలను నిర్వీర్యం చేసే ప్రయత్నమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల శాంతిభద్రతలు అత్యంత ముఖ్యమని, ప్రజా ప్రయోజనాలు, దూరదృష్టితో నిర్ణయాలు జరగాలని వారు అభిప్రాయపడ్డారు. తాత్కాలికంగా మౌనం వహిస్తే భవిష్యత్తులో శాశ్వతంగా నష్టం జరుగుతుందని, కొంతమంది జిల్లేడు చౌదర్‌గూడను అభివృద్ధి చెందకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇకనైనా ప్రజల్లోకి వచ్చి అభిప్రాయ సేకరణ చేయాలని, జిల్లేడు చౌదర్‌గూడలోనే పోలీస్ స్టేషన్‌ను ఉంచాలని డీజీపీని కోరినట్లు జేఏసీ నాయకులు మరియు గ్రామ ప్రజలు తెలిపారు.

# 'సీఎంఆర్ఎఫ్' చెక్కుల పంపిణీ...


**59 మంది లబ్ధిదారులకు రూ.46.35 లక్షల ఆర్థిక సాయం**



మండపేట(ఇది కద నిజం )జూలై 30 : అనారోగ్య సమస్యలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గారు పేర్కొన్నారు. ఇటీవల నియోజకవర్గ పరిధిలో వివిధ ఆసుపత్రులలో వైద్యం చేయించుకుని, ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్న 59 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 46,35,403/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మండపేట పట్టణంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ళ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు ఈ చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బంది పడుతున్న పేదలకు ఈ సాయం ఎంతో ఊరటనిస్తుందన్నారు. ఆర్థిక సాయం పొందిన బాధిత కుటుంబాలు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సినిమా న్యూస్

## 100 కోట్ల క్లబ్‌లో 'లెనిన్'




అక్కినేని అఖిల్ తాజాగా 'లెనిన్' చిత్రంతో ప్రేక్షకులను అలరించాడు. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించగా, మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించారు. ఎస్.ఎస్. తమన్ సంగీతం అందించిన ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగ వంశీ నిర్మించారు. జూలై 10న విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి సూపర్ హిట్ టాక్ లభించింది. దాంతో బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లు సాధిస్తూ భారీ లాభాలను అందుకుంది. తాజాగా ఈ సినిమా కలెక్షన్లకు సంబంధించిన ప్రత్యేక పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది.

ఆ పోస్టర్‌లో 'లెనిన్' ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించి బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. తొలి రోజుల్లో అద్భుతమైన వసూళ్లు రాబట్టిన ఈ సినిమా, అనంతరం కలెక్షన్లు కాస్త తగ్గడంతో రూ.100 కోట్ల మార్కును చేరుకోవడం కష్టమేనని ట్రేడ్ వర్గాలు భావించాయి. అయితే ఆ అంచనాలను తలకిందులు చేస్తూ ఈ చిత్రం రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరినట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## విజువల్ వండర్‌గా రామాయణ ట్రైలర్




అందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రామాయణ ట్రైలర్ వచ్చేసింది. నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న రామాయణ పార్ట్ 1 ట్రైలర్ ను తాజాగా చిత్ర బృందం రిలీజ్ చేసి అందరికీ సర్ ప్రైజ్ చేసింది. దాదాపు 4.09 నిమిషాల నిడివి ఉన్న ఈ ట్రైలర్ జనాలను ఆకట్టుకుంటుంది. ఇక ఇందులో రణ్ బీర్ కపూర్ రాముడిగా... సీతమ్మ పాత్రలో సాయి పల్లవి అదరగొట్టేశారు. అటు యశ్ రావణుడి గెటప్ లో అందరిని బెదరగొట్టేశాడు. భారీ విజువల్స్, బిజిఎం ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. అటు హాన్స్ జిమ్మర్, ఏఆర్ రెహమాన్ అందించిన సంగీత స్వరాలు సినిమాకు హైలెట్ గా నిలిచాయి. దాదాపు రూ. 4000 కోట్లతో రూపొందుతున్న ఈ రామాయణ మూవీ మొదటి భాగం ఈ ఏడాది దీపావళికి రిలీజ్ కానుంది. రెండో పార్ట్ వచ్చే దీపావళికి రిలీజ్ చేస్తారు.

## 'కొరియన్ కనకరాజు' ట్రైలర్‌కు డేట్ ఫిక్స్!


మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో రాబోతున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'కొరియన్ కనకరాజు'. భారీ అంచనాల మధ్య ఈ సినిమా ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ప్రమోషన్స్‌లో జోరు పెంచిన చిత్ర బృందం సినిమాను మరింతగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇప్పటి వరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్‌తో మూవీపై సూపర్ బజ్ క్రియేట్ అయింది. అలాగే.. గ్లింప్స్, టీజర్, ఫస్ట్ సింగిల్, సెకండ్ సింగిల్‌కు నెట్టింట విశేషమైన స్పందన లభించగా.. తాజాగా ట్రైలర్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. 'కొరియన్ కనకరాజు యొక్క అద్భుతమైన ప్రపంచంలోకి అడుగుపెట్టడానికి సిద్ధంగా ఉండండి.. ఆగస్టు 1, 2026న ట్రైలర్ విడుదలతో '4 FINGERS' హవా మొదలవుతుంది.. లాంచ్ ఈవెంట్ AAA Cinemasలో ఉదయం 10 గంటల నుండి స్టార్ట్ అవుతుంది' అంటూ ఓ సరికొత్త పోస్టర్‌ను షేర్ చేశారు. ఈ పోస్టర్‌లో వరుణ్ తేజ్ సరికొత్త లుక్‌లో కనిపిస్తూ మెగా ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేస్తున్నాడు. కాగా.. ఇందులో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.




## రౌడీ స్టార్‌డమ్‌కు పదేళ్లు!

ఈ రోజుల్లో ఒక సినిమాలో హీరోగా నిలబడటం ఒక విజయం అయితే, పదేళ్ల పాటు వరుసగా ప్రేక్షకుల దృష్టిని తనవైపు నిలుపుకోవడం మరో పెద్ద విజయం. తెలుగు సినీ ఇండస్ట్రీలో అదే చేసి చూపించాడు రౌడీ హీరో విజయ్ దేవరకొండ. 2016లో విడుదలైన 'పెళ్లి చూపులు' సినిమాతో సోలో హీరోగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన విజయ్, నేడు యువతారానికి రోల్ మోడల్ గా నిలిచాడు. విజయాలు, వైఫల్యాలు, విమర్శలు, ప్రశంసలు... ఇలా ఎన్నో మలుపులు ఎదురైనా తన వ్యక్తిత్వంతో ముందుకు సాగింది అతని పదేళ్ల సినీ ప్రయాణం. 'పెళ్లి చూపులు' విడుదలైన సమయంలో విజయ్ దేవరకొండపై పెద్దగా అంచనాలు లేవు. అప్పటికే 'ఎవడే సుబ్రమణ్యం'లో ఒక గెస్ట్ రోల్ మాత్రమే చేశాడు. అయితే అతని నటన, కొత్త తరహా కథతో 'పెళ్లి చూపులు' మూవీ ఘనవిజయం సాధించింది. అయితే విజయ్ కెరీర్‌ను పూర్తిగా మార్చేసిన సినిమా మాత్రం 'అర్జున్ రెడ్డి'. ఆ చిత్రంలో ఆయన నటన, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ యువతను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఆ సినిమా తర్వాత విజయ్ పేరు కేవలం టాలీవుడ్‌కే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా మారుమోగింది.

ఆ తర్వాత వచ్చిన 'గీత గోవిందం' విజయ్‌లోని మరో కోణాన్ని చూపించింది. ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా ఆకట్టుకునే రొమాంటిక్ హీరోగా గుర్తింపు తీసుకొచ్చింది. అనంతరం 'టాక్సీవాలా', 'ఖుషీ', 'ఫ్యామిలీ స్టార్', 'కింగ్‌డమ్' వంటి సినిమాలు అంచనాలను అందుకోకపోయినా, ప్రతి కొత్త సినిమా ప్రకటనతో సోషల్ మీడియాలో భారీ హైప్ రావడం మాత్రం విజయ్ స్టార్‌డమ్‌కు నిదర్శనం. విజయ్ దేవరకొండ ప్రత్యేకత కేవలం సినిమాల్లోనే కాదు. యువతతో అతనికి ఏర్పడిన అనుబంధం కూడా అతని బలమే. సినిమా ఫస్ట్ లుక్ విడుదలైనా, కొత్త ప్రాజెక్ట్ ప్రకటించినా, ఇంటర్వ్యూ ఇచ్చినా సోషల్ మీడియాలో ట్రెండ్ అవడం అతనికి సాధారణ విషయంగా మారిపోయింది. కెరీర్‌లో కొన్ని ఎదురుదెబ్బలు ఎదురైనా, అభిమానుల్లో అతనిపై ఉన్న ఆసక్తి ఏమాత్రం తగ్గకపోవడం కూడా అదే విషయాన్ని చెబుతోంది.




నటనతో పాటు వ్యాపార రంగంలో కూడా విజయ్ తన ముద్ర వేస్తున్నారు. 'రౌడీ వేర్' పేరుతో ఫ్యాషన్ బ్రాండ్‌ను ప్రారంభించి యువతలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మరోవైపు 'ది దేవరకొండ ఫౌండేషన్' ద్వారా విద్యార్థులు, అవసరమైన సహాయం చేస్తూ సామాజిక బాధ్యతను కూడా నిర్వర్తిస్తున్నారు. స్టార్‌డమ్‌ను కేవలం వ్యక్తిగత విజయానికి మాత్రమే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడేలా మార్చేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసలు అందుకుంటున్నాయి. ఇక కెరీర్ పరంగా చూస్తే విజయ్ దేవరకొండకు ముందు ముందు మరింత కీలకమైన దశ ప్రారంభం కానుంది. ఇప్పటికే 'రౌడీ జనార్దన్', 'రణబాలి' వంటి ప్రతిష్టాత్మక చిత్రాలు లైన్లో ఉండగా, మరో పాన్ ఇండియా ప్రాజెక్ట్ కూడా రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమాలపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.

సోలో హీరోగా పదేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న విజయ్ దేవరకొండ, ఒక నటుడిగా మాత్రమే కాదు, కొత్త తరానికి ప్రతీకగా కూడా నిలిచారు. భిన్నంగా ఆలోచించడం, తనదైన శైలిలో ముందుకు సాగడం, అభిమానులతో నేరుగా కనెక్ట్ కావడం వంటి లక్షణాలు ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయి. రాబోయే రోజుల్లో ఈ స్టార్ మరిన్ని విజయాలతో తన ప్రయాణాన్ని తీసుకెళ్తారనే నమ్మకం అభిమానుల్లో అయితే బలంగా కనిపిస్తోంది.

## ఫుల్ స్పీడ్ లో అనిల్



టాలీవుడ్ స్టార్ దర్శకుడు అనిల్ రావిపూడి సినిమాలు చేసే వేగం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఉన్న స్టార్ దర్శకులతో పోలిస్తే ఆయన అత్యంత వేగంగా సినిమాలను తెరకెక్కించడమే కాకుండా, అద్భుతమైన విజయాల శాతంతో దూసుకుపోతున్నారు. దీంతో ఆయనతో సినిమాలు చేసేందుకు స్టార్ నిర్మాతలు క్యూ కడుతున్నారు. అనిల్ రావిపూడి కూడా వరుసగా పలువురు నిర్మాతలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన వెంకటేష్, కళ్యాణ్ రామ్ హీరోలుగా తెరకెక్కుతున్న చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నారు. అనంతరం కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఓ యానిమేషన్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఆ తర్వాత దిల్ రాజు బ్యానర్‌లో ఓ సినిమా, అనంతరం సాహు గారపాటి, సతీష్ కిలారు సంయుక్తంగా నిర్మించనున్న చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఒక సినిమాకు దర్శకత్వం వహిస్తూనే మరో మూడు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన అనిల్ రావిపూడి ఫుల్ జోష్‌లో ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.